నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఎన్టీఆర్ కృష్ణా
గురువారం 4 డిసెంబర్ 2025 పేజీలు 8







రైతు ఆదాయం పెంపుతోనే

# రాష్ట్రం సుభిక్షం

- ఎన్నికల హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేశాం
- గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులకు మద్దతు ధర కల్పించాం
- పంట కొనుగోలు చేసిన 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నాం
- రైతన్నా మీకోసం కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం మేజర్ న్యూస్ : రైతుల ఆదాయం పెంచడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు,

వివరాలు 2లో

# సంచులను అందుబాటులో ఉంచుతున్నాం

- ఎలాంటి ఆందోళన చెందవద్దు
- మర్రివాడలో ధాన్యపు రాశులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ



వివరాలు 2లో







ప్రకృతి వ్యవసాయం వైపు

# మొగ్గు చూపాలి

**ప్రకృతి వ్యవసాయంతో అధిక ఆదాయం : కృష్ణాజిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ**

**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** తక్కువ ఖర్చుతో కూడిన ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులకు పిలుపునిచ్చారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల గ్రామంలో రైతన్నా..మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉయ్యూరు మండలం, గండిగుంట-2 రైతు సేవ కేంద్రం నుంచి స్థానిక రైతులతో కలిసి వర్చువల్‌గా పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందులను తగ్గించి, తక్కువ ఖర్చుతో కూడిన ప్రకృతి వ్యవసాయం మిగతా 2లో...

సాగు సిరులకు

# పంచసూత్రాలు..

- ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోండి
- పంట మార్పిడి, ఉద్యాన పంటలపై దృష్టిపెట్టండి
- సాంకేతికతనూ వ్యవసాయ పనులకు జోడించండి
- అన్నదాతలతో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

మిగతా 2లో

**నందిగామ, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ :** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే పంచ సూత్రాల లక్ష్యమని.. రైతులు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం నందిగామ మండలం, ఐతవరంలోని రైతుసేవా కేంద్రంలో జరిగిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం, నల్లజర్ల రైతుసేవా కేంద్రంలో పాల్గొని గౌరవ ముఖ్యమంత్రి చేసిన ప్రసంగం ప్రత్యక్ష

(మొదటిపేజీ తరువాయి)

## సాగు సిరులకు పంచసూత్రాలు..

ప్రసారాన్ని రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రైతును రాజును చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రీటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే అయిదు విధానాలతో స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తోందని వివరించారు. డ్రిప్, స్ప్రింకర్ల సేద్యాన్ని విస్తరించి, నీటి వినియోగ సామర్థ్యాన్ని 40 శాతం 50 వరకు పెంచి రైతు ఉత్పాదకతలో ప్రగతికి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. నీటి వనరుల సమర్థ వినియోగం, లాభాలు ఎక్కువగా వచ్చే ఉద్యాన పంటలను సాగు చేయడంతో పాటు వ్యవసాయ డ్రోన్లు, యంత్ర పరికరాలను ఉపయోగిస్తూ అగ్రీ టెక్‌కు చేరువకావాలన్నారు. ప్రభుత్వాలు అమలుచేస్తున్న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్, పీఎం ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాడి పశువులు, జీవాల పెంపకం వల్ల అదనపు ఆదాయాన్ని పొందవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ ఐకే శ్రీనివాసరావు, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

వైపు మళ్లాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల అధిక ఆదాయం పొందవచ్చని, నేల ఆరోగ్యంగా ఉంటుందని, పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన వరి పంట ప్రకృతి వైపరీత్యాలను సైతం తట్టుకొని పడిపోకుండా నిలబడుతుందని, దీని ద్వారా నష్టాలను అధిగమించవచ్చని సోదాహరణంగా వివరించారు. ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని, రైతులను ఆ దిశగా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. వినియోగదారులు ఇష్టపడే వరి రకాలను ఎంచుకుని సాగు చేయాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని, ప్రతి 15 రోజులకు ఒకసారి పంటను తీసి నిరంతర ఆదాయం పొందవచ్చు అని వివరిస్తూ, దీనికి ప్రభుత్వం ఎన్నో రాయితీలను కల్పిస్తోందని, ఆసక్తి గల రైతులు ముందుకు వచ్చి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్రమంలో గండిగుంట గ్రామానికి చెందిన రైతులు చిట్టినేని సతీష్ కుమార్, పాలడుగు క్రాంతి కుమార్ తాము అవలంబిస్తున్న ఆధునిక వ్యవసాయ పద్ధతులు, అదేవిధంగా ఆకునూరు గ్రామానికి చెందిన మాగంటి కిరణ్ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న వరి, మినుము పంటల సాగుకు సంబంధించిన అనుభవాలను వారు కలెక్టర్ తో ఈ సందర్భంగా పంచుకున్నారు. కార్యక్రమంలో ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలా షారోన్, మండల తహసిల్దారు సురేష్, మండల వ్యవసాయ అధికారి నిస్సీ గ్రేస్, పశుసంవర్ధక శాఖ ఏడి రామ్ శేఖర్, వెటర్నరీ డాక్టర్ శ్రీకాంత్, ఉద్యాన అధికారి మానస, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సంచులను అందుబాటులో ఉంచుతున్నాం



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం మర్రివాడ గ్రామం ప్రధాన రహదారిపై ఆరబెట్టిన ధాన్యపు రాశులను బుధవారం జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ పరిశీలించి రైతులతో మాట్లాడారు. ధాన్యపు గింజలను స్వయంగా చేతిలోకి తీసుకొని పరిశీలనగా చూసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాల వల్ల పంటకు మానుగాయ తెగులు సోకి గింజ రంగు మారిపోవడం వల్ల ఎవరూ కొనుగోలు చేయడంలేదని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. కోత ఎప్పుడు కోశారు, ప్రస్తుతం తేమశాతం ఎంత ఉందని కలెక్టర్ రైతును ఆరా తీయగా, శనివారం నాడు కోత కోసి ఆరబెట్టానని, ప్రస్తుతం తేమశాతం పరీక్షించగా 23 ఉందని రైతు సమాధానం ఇచ్చారు. జిల్లాలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల పట్ల ఆందోళన అవసరం లేదని, ధైర్యంగా ఉండాలన్నారు. గత సంవత్సరం కంటే అదనంగా 30 లక్షల గోనె సంచులు అందుబాటులో ఉంచామని, అయితే వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఆందోళనతో రైతులు యంత్రాలతో ఒకేసారి పెద్ద మొత్తంలో కోతలు కోయడం వల్ల పెద్ద మొత్తంలో సంచులకు డిమాండ్ పెరిగిందన్నారు. దీనిపై ఎలాంటి ఆందోళన చెందవద్దని సంచులను సమృద్ధిగా అందుబాటులో ఉంచుతున్నామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. అధికారులు టార్పాలిన్లు కొంత మందికే ఇచ్చారని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి అవసరమైన రైతులందరికీ వెంటనే అందించాలని ఆదేశించారు.

# రైతు ఆదాయం పెంపుతోనే రాష్ట్రం సుభిక్షం



(మొదటిపేజీ తరువాయి)

ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని గుండుపాలెంలో నిర్వహించిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. గుండుపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రైతులతో పాదయాత్రగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఎన్టీఆర్ రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. రైతులకు అందిస్తున్న పథకాల గురించి, వారి సమస్యల గురించి అధికారులతో మాట్లాడారు. పశువులకు దాణా అందించారు. పశువులకు అందించే డైనోఫ్రోస్ట్ ఇంజక్షన్ల ప్రాధాన్యతను రైతులకు వివరించారు. పశు సంపద పెంపొందించేందుకు అధికారులు రైతుల్లో అవగాహన పెంచాలన్నారు. రైతులతో గ్రీవెన్స్ నిర్వహించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను రాతపూర్వ కంగా అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాల గురించి రైతుల్ని చైతన్య పరచడం లక్ష్యంగా రైతుల సేవలో కార్యక్రమం నిర్వహించాం. రైతులకు గిట్టు బాటు ధరలు కల్పించడంతో పాటుగా, వాణిజ్య పంటల ద్వారా మెరుగైన ఆదాయం సమకూర్చే అవకాశం కలుగుతుందన్నారు. శాస్త్రవేత్తలు సూ చించిన ప్రకారం పంటలు సాగు చేయడం ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. డిమాండ్ ఆధారిత వ్యవసాయం దిశగా అడుగులు వేయాలి. వ్యవసాయ శాఖ అధికారుల్ని సమన్వయం చేసుకుని మన ప్రాంతంలో పండే పంటలపై అధ్యయనం చేయాలి. బొప్పాయి, జామకాయ, జీడి మామిడి లాంటి హార్టీకల్చర్ పంటలవైపు నడవాలి. పంటలపై దృష్టి పెట్టడంతో పాటుగా, ఎరువుల వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించాలి. అత్యధిక ఎరువుల వినియోగం కారణంగా నేడు పంజాబ్ పడుతున్న అవస్థలను గమనించండి. ఆర్గానిక్ పంటలవైపు రైతులు అడుగేయాలి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంపైనా రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. తీర ప్రాంతంలో కోల్డ్ స్టోరేజీ కేంద్రం కూడా లేకపోవడం బాధాకరం. ఎంఎస్ఎంఈ ప్రాజెక్టుల్ని సద్వినియోగం చేసుకోవాలి. ఎరువుల వినియోగం విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఎంత తగ్గిస్తే అంత ఆదాయం, ఆరోగ్యం సాధ్యమవుతాయన్నారు. వ్యవసాయం, వాణిజ్య పంటలవైపు మొగ్గు చూపడంతో పాటుగా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఇంటికి ఒక పారిశ్రామిక వేత్త నినాదం మేరకు.. రైతులు వారి పిల్లల్ని ప్రోత్సహించాలని, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలని సూచించారు. సాగునీటి రంగానికి ప్రాధాన్యమిస్తున్నాం. పోలవరం ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నాం.నీటి పారుదల శాఖలో ఉన్న ఇబ్బందులు, తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రత్యేక చర్యలు తీసుకోనున్నాం.గత ఐదేళ్లు నీటి పారుదల రంగాన్ని నాశనం చేశారు. కూటమి రాగానే అన్ని కాలువలను శుభ్రం చేసుకున్నాం. నీటి సంఘాలు అధికారులతో సమన్వయం చేసుకుని అభివృద్ధి చేసుకోవాలి. ప్రభుత్వం నుండి రావాల్సిన నిధుల్ని రప్పిస్తాను. గతంలో పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించి లక్ష్యాన్ని దెబ్బతీశారు. కానీ కూటమి అధికారంలోకి వచ్చాక పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు వెళ్తున్నాం. ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా ఆదాయం పెంపుకు అవకాశాలున్నాయి. ఆ దిశగా కూడా రైతులు అడుగులు వేయాలి.రోడ్ల నిర్మాణానికి కూడా పెద్దపీట వేస్తున్నాం. చిన్నాపురం నుండి కమ్మవారి చెరువు వరకు రోడ్డు పనుల్ని పున:ప్రారంభిస్తాను. చిన్నాపురం నుండి కోన మీదుగా కమ్మవారి చెరువు పనులకు నిధులు కేటాయించారు. కాలేఖాన్ పేట నుండి చిన్నాపురం వరకు ఉన్న రోడ్డును రూ.6 కోట్లతో శంకుస్థాపన చేస్తాం. గుండుపాలెం నుండి చల్లపల్లి మీదుగా రుద్రవరం రోడ్డును పూర్తి చేసేలా ఏర్పాట్లు చేస్తున్నాను. రోడ్లు వేసే బాధ్యత నేను తీసుకుంటాను. కానీ దమ్ము ట్రాక్టర్లను రోడ్లపై తిప్పకుండా గ్రామస్తులు కట్టుబడి ఉండాలి. 100 శాతం డ్రైనేజీ పనుల్ని కూడా పూర్తి చేస్తాను. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా ప్రతి ఇంటికీ మంచినీటి కులాయి ఏర్పాటు చేయబోతున్నాను.రాష్ట్ర అభివృద్ధితో పాటుగా సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యమిస్తోంది. ఎన్నికల్లో పేర్కొన్న మేరకు సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం. పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను సూపర్ హిట్ చేశాం. జగన్ రెడ్డి రైతులను బటన్ నొక్కుడు పథకాలతో దగా చేస్తే.. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ ద్వారా రెండు విడతల్లో రూ.14 వేల చొప్పున చెల్లించింది. మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు అందిస్తున్నాం. సుమారు 64 లక్షల మందికి ప్రతి నెలా రూ.4000 చొప్పున పెన్షన్ ఇస్తున్నాం. అందుకోసం ప్రతి నెలా రూ.2700 కోట్లు చొప్పున ఇప్పటి వరకు రూ.50 వేల కోట్లకు పైగా నిధులు అందించాం. తల్లికి వందనం పథకాన్ని ప్రతి ఒక్కరికీ అమలు చేశాం. ఉచితంగా గ్యాస్ అందిస్తున్నాం. ఇప్పటికే పక్కా ఇళ్ల నిర్మాణానికి అడుగులు వేశాం.తుపాన్ల సమయంలోనూ రైతులు నష్టపోకుండా అండగా నిలుస్తున్నాం. ఉచితంగా టార్పాలిన్లు కూడా అందిస్తున్నాం.ప్రభుత్వం అందించే పథకాలను, సంక్షేమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, గొర్రెపాటి గోపీచంద్, మచిలీపట్నం రూరల్ మండలాధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్(నాని),రైతు అధ్యక్షుడు గోపు సత్యన్నారాయణ, పీఏసీఎస్ అధ్యక్షులు తుమ్మాటి బసవ శంకరరావు, నీటి సంఘాల అధ్యక్షులు వెంకయ్య, లంకె నారాయణ ప్రసాద్, సోమశేఖర్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యం శరీరానికి మాత్రమే ఆలోచనకు కాదు



**మైలవరం మేజర్ న్యూస్ :** మైలవరంలో మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ ఆధ్వర్యంలో స్థానిక భవితసెంటర్‌లో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం చిన్నారులకు ఫిజియోతెరఫీకి అవసరమైన శాశ్వత న్యూరో బ్లెడ్ స్టిములైజేషన్,, బహుమతులు,విందుభోజనం అందజేశారు. ముఖ్య అతిథి గా పాల్గొన్న ట్రస్ట్ గౌరవసలహాదారు కొప్పు సత్యనారాయణ ( యూఎస్ఏ), ట్రస్ట్ గౌరవ అధ్యక్షురాలు శ్రీపద్మ యూఎస్ఏ డి. ఎంఈఓ ఎల్.బాలుసహకరించిన దాతలు ఎం ఆ.లలితశ్రీ (టీచర్), సుగ్గల చక్రధరరావుగారు, రత్నమాల దంపతులకు ఝాన్సీ లక్ష్మీ భాయి,కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కోయ సుధ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మదర్ థెరీసా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈరోజు మైలవరం భవితసెంటర్‌లో దివ్యాంగులకు ఆటపాటలు నిర్వహించి దాతల సహకారంతో విందు భోజనం,బహుమతులు అందజేసారు. కోయ సుధ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పెద్దలు కొప్పు సత్యనారాయణ, శ్రీపద్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారీరక లోపం ఉన్నప్పటికీ దివ్యాంగుల అన్ని రంగాలలో ముందు ఉన్నారని,వారికోసం ప్రత్యేక శిక్షణలు ఉన్నాయని,ఈ రోజు ఈ కార్యక్రమం లో పాల్గొనటం సంతోషంగా ఉందని ట్రస్ట్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం చిన్నారులకు బహుమతులు అందజేసి,విందుబోజనాన్ని వడ్డించారుఈ కార్యక్రమం లో మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగలత,భవితసెంటర్ ప్రధానోపాధ్యాయులు రాధారాణి,వినయకుమారి కనక దుర్గ ట్రస్ట్ కార్యదర్శి ఎస్.విజయలక్ష్మి ట్రస్ట్ సభ్యులు ఝాన్సీ లక్ష్మీబాయి, కె.నాగమణి,కె.కవిత, ధనలక్ష్మి, శ్రీలక్ష్మీ,తల్లిదండ్రులు, టీచర్స్ పాల్గొన్నారు.



## స్వమిత్వ సర్వేను పగడ్బందీగా చేపట్టాలి

**గన్నవరం, డిసెంబరు 03, మేజర్ న్యూస్ :** జిల్లాలో స్వమిత్వ సర్వేను పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆయన, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి గన్నవరం మండలంలోని తహసీల్దారు కార్యాలయం నుండి సర్వేయర్లు, ఆర్ఎస్ డిప్యూటీ తహసిల్దారులతో స్వమిత్వ సర్వే పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న స్వమిత్వ సర్వేను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తగా చేపట్టాలన్నారు. నిబంధనల ప్రకారం, గ్రామంలో ఉన్న ప్రతి ఇంటితోపాటు ఖాళీ స్థలాలకు కూడా పర్సన్ ప్రాపర్టీ నంబర్ (పిపిఎన్) కేటాయించాల్సిందేనని సూచించారు. అంతిమంగా పిపిఎన్ ల విస్తీర్ణం మొత్తం గ్రామకంఠం మొత్తం విస్తీర్ణంతో లెక్క సరిపోవాలన్నారు. ఆక్రమణలతో సంబంధం లేకుండా, అంతర్గత రహదారులు వంకర వంకరలుగా కాకుండా తిన్నగానే (స్ట్రెయిట్) మార్కింగ్ చేసి రికార్డులో నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా, కాలనీలలో లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్ల స్థలాల గృహాల్లో అసలు లబ్ధిదారునికి బదులుగా వేరేవారు ఉంటున్నప్పటికీ రికార్డులో ఎవరి పేరు నమోదు చేయకుండా ప్రత్యేకంగా గుర్తించాలని సూచించారు. ప్రభుత్వ భూములు వంటి అభ్యంతర స్థలాల్లో ఉంటున్న వారి పేరున నమోదు చేయకుండా నిబంధనలు పాటించాలని కలెక్టర్ సర్వేయర్లకు సూచించారు. కలెక్టర్ తో పాటు మండల తహసిల్దారు కేవీ శివయ్య, ఎంపీడీవో స్వర్ణలత, సర్వేయర్లు తదితరులు ఉన్నారు.

## 'మై నహితో కౌన్ బి'తో వారి 'చ్యూజ్ బోల్డ్'తో రాయల్ ఛాలెంజ్ కొత్త ప్రచారం




**అమరావతి, 3 డిసెంబర్ 2025:** రాయల్ ఛాలెంజ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ తన కొత్త ప్రచారాన్ని 'మై నహి తో కౌన్ బి' ప్రారంభించింది, ఇది ఆత్మవిశ్వాసం, ప్రామాణికత యొక్క శక్తివంతమైన అనుభవం. ఈ ప్రచారం ధైర్యం, స్వీయ-నిర్మిత, క్షమించరాని వాస్తవం యొక్క అర్థాన్ని తిరిగి వ్రాసే కొత్త తరాన్ని సమర్థిస్తుంది. ఇది వారసత్వంగా వచ్చిన నిబంధనల ప్రకారం జీవించడం నుండి ఒకరి స్వీయ నిబంధనలలో విజయాన్ని నిర్వచించడం వరకు, "ప్రజలు ఏమనుకుంటారు" నుండి "నేను ఏమనుకుంటాను" అనే మార్పును ప్రతిబింబిస్తుంది. శ్రుష్టి తవాడే యొక్క అదే పేరుతో ఉత్సాహభరితమైన గీతం ద్వారా ప్రాణం పోసుకున్న ఈ ప్రచారం, క్రికెట్ స్టార్ స్మృతి మంధాన, యూత్ ఐకాన్ రణ్విజయ్ సింఘా, గేమింగ్ దృగ్విషయం నమన్ "మోర్టల్" మాథుర్, శ్రుష్టి వంటి ప్రముఖులను కలిగి ఉంది, ప్రతి మలుపులోనూ ధైర్యంగా వ్యవహరించి, మై నహీ తో కౌన్ బి అని చెప్పే హక్కును సంపాదించిన వారికి నివాళి. క్రీడలు, వినోదం నుండి సంగీతం, గేమింగ్ వరకు – యువ భారత దేశాన్ని నిర్వచించే విభిన్న అభిరుచులను ప్రతిబింబించే ఈ ప్రచారం, పెద్ద కలలు కనే, దాని స్వంత మార్గాన్ని ఏర్పరచుకోవడానికి భయపడని తరం గురించి మాట్లాడుతుంది. ఈ చిత్రం ప్రతి ఒక్కరినీ వారి స్వంత ప్రపంచంలో బంధించే శక్తివంతమైన మాంటేజ్‌తో ప్రారంభమవుతుంది: పిచ్‌పై స్మృతి ప్రతి షాట్‌ను ఆదేశిస్తుండిబీ రణ్‌విజయ్ ఆత్మవిశ్వాసంతో సరిహద్దులను దాటుతున్నాడు. లోతైన గేమ్‌ప్లే వ్యూహంలో మోర్టల్ ఉన్నాడు, శ్రుష్టి తన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే ఉద్వేగభరితమైన పద్యాలను చెప్తుంది. వారి ప్రయాణాలు చురుకుతనం, అభిరుచి, విజయ క్షణాలతో సాగుతాయి, అవి అన్నీ ఒకే శక్తివంతమైన ఆలోచనతో అనుసంధానించబడి ఉన్నాయి అది తమపై నమ్మకం. 'మై నహి తో కౌన్ బి' అనేది ఒక ప్రచారం కంటే ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రతి ఒక్కరూ ధైర్యాన్ని వారు ఎవరో నిర్వచించే భాగంగా చేసుకోవడానికి ప్రోత్సహించే ఉద్యమం. ఈ ప్రచారం గురించి స్మృతి మంధాన మాట్లాడుతూ, "నా దృష్టిలో ధైర్యంగా ఉండటం అంటే, అది మైదానంలో అయినా, బయట అయినా, అది ముఖ్యమైనప్పుడు ముందుకు సాగడం. క్రికెట్ నాకు నేర్పింది అంటే మీపై నమ్మకం ఉంటేనే అంతా ప్రారంభమవుతుందని. 'మై నహి తో కౌన్ బి' అనేది సవాళ్లను ఎదుర్కోవడానికి, మీ అంతర్ దృష్టిని విశ్వసించడానికి, మీ ఉత్తమమైనదాన్ని ఇవ్వడానికి, దృఢ నిశ్చయంతో మీ క్షణాన్ని సొంతం చేసుకోవడానికి ఒక జ్ఞాపిక వంటిది." దానికి తోడు, రణ్‌విజయ్ ఇలా అన్నారు, "ధైర్యం అంటే బిగ్గరగా మాట్లాడటం కాదు, మీ అభిప్రాయాన్ని నిలబెట్టుకోవడం, మీకు సరైనది అనిపించేది చేయడం. అది వేదికపై అయినా, కెమెరా ముందు అయినా, లేదా జీవితంలో అయినా, నేను ఎల్లప్పుడూ ఆదర్శంగా ముందుకు సాగడాన్ని నమ్ముతాను.

ఈ ప్రచారం ఆ ఉత్సాహాన్ని సంగ్రహిస్తుంది – బాధ్యత తీసుకోవడం, ముందుకు రావడం, – మై నహి తో కౌన్ బి అని చెప్పడం." ఈ ఆవిష్కరణ సందర్భంగా డియాజియో ఇండియా వైస్ ప్రెసిడెంట్, మార్కెటింగ్ పోర్ట్‌ఫోలియో హెడ్ వరుణ్ కూరిచ్ మాట్లాడుతూ, "మై నహి తో కౌన్ బి అనేది మా చ్యూజ్ బోల్డ్ ప్రయాణంలో తదుపరి అధ్యాయం,, ఇది నేటి భారతదేశాన్ని తీర్చిదిద్దే ఆత్మవిశ్వాస తరంగాన్ని ప్రతిబింబిస్తుంది. ధైర్యంగా ఉండటం ఇకపై పెద్ద స్క్రీన్ లేదా పెద్ద వేదికకే పరిమితం కాదు – ఇది ఆశయం ఎక్కువగా ఉన్న ఏ రంగంలోనైనా మిమ్మల్ని మీరు సమర్థించుకోవడం గురించి. అందుకే ఈ ప్రచారం అధిక ఒత్తిడి కలిగిన క్రికెట్ క్షణాల నుండి ఇ-స్పోర్ట్స్ యొక్క విస్ఫోటనాత్మక పెరుగుదల వరకు ప్రతిదానినీ సమర్థిస్తుంది – యువ భారతీయులు నైపుణ్యం, స్థితిస్థాపకత, ఆత్మవిశ్వాసం విజయానికి కొత్త గుర్తులు అని నిరూపించే చోటు. మీరు పోటీ గేమింగ్ లాబీలో పోరాడుతున్నా, వేగంగా కదిలే డిజిటల్ ల్యాండ్‌స్కేప్‌లో సృష్టిస్తున్నా, లేదా పునాది నుండి ఏదైనా నిర్మిస్తున్నా – ఆ అంతర్గత దృఢవిశ్వాసమే మిమ్మల్ని ప్రత్యేకంగా నిలబెట్టేది. ఈ ప్రచారంతో, ఈ నిర్భయ స్ఫూర్తిని కలిగి ఉన్న ఈ కల్చరల్ ఐకాన్స్‌ను మేము ఒకచోట చేర్చాము, ఇది ప్రతి యువ భారతీయుడు ముందుకు వచ్చి, 'నేను కాకపోతే, ఇంకెవరు?' అని చెప్పడానికి ప్రేరేపిస్తుందని మేము ఆశిస్తున్నాము. గేమింగ్ ప్రో నమన్ మాథుర్, అకా "మోర్టల్", ఇలా అన్నారు, "గేమింగ్ ఎప్పుడూ గెలవడం గురించి కాదు, ఇది మనస్తత్వం గురించి. ప్రతి మ్యాచ్ వ్యూహం, ఓర్పు, ఆత్మవిశ్వాసానికి పరీక్ష. మీరు మీ నైపుణ్యాలను విశ్వసిస్తే ఏదైనా సాధ్యమేనని తెలుసుకుని యుద్ధభూమిలోకి ప్రవేశిస్తారు. అందుకే 'మై నహి తో కౌన్ బి' అనేది కేవలం ఒక లైన్ కాదు– ఇది ప్రతిసారీ మిమ్మల్ని మీరు సమర్థించుకోవడానికి ఒక జ్ఞాపిక లాంటిది."



### సత్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామంలో బుధవారం జరిగిన వీర్ల సత్యనారాయణ పెద్దకర్మ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వినియోగదారుడు సొమ్మును వడ్డీతో సహా తిరిగి చెల్లించాలి

#### కృష్ణా జిల్లా పర్మనెంట్ లోకదాలత్ తీర్పు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సహారా ఇండియాలో స్కీం ద్వారా 20 నెలలు డిపాజిట్ చేసిన రూ.52,000లను ఆరు శాతం వడ్డీతో, రూ.2,000లు కోర్టు ఖర్చులతో సహా చెల్లించాలని మచిలీపట్నం సహారా ఇండియా బ్రాంచ్ మేనేజర్‌ను ఆదేశిస్తూ కృష్ణాజిల్లా పర్మనెంట్ లోక అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ చైర్మన్ ఓ.నరసింహారావు తీర్పు చెప్పారు. మచిలీపట్నం గోపాల్ నగర్ కు చెందిన షేక్ సలీం 2019 ఏప్రిల్ 15వ తేదీన మచిలీపట్నం సహారా ఇండియా వారి సంస్థలో 20 వాయిదాలు ద్వారా రోజోనా స్కీం లో 52,000 చెల్లించారు. స్కీము పూర్తయిన పూర్తి సహారా ఇండియా వారు వినియోగదారులకు డబ్బు తిరిగి చెల్లించలేదు. వినియోగదారుడు లీగల్ నోటీసు పంపిన సహారా ఇండియా అధికారులు స్పందించలేదు. వినియోగదారుడు షేక్ సలీం సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ ద్వారా కృష్ణాజిల్లా పర్మనెంట్ లోకాదాలత్లో కేసు దాఖలు చేశారు. లోక్ అదాలతో జారీ చేసిన నోటీసుకు కూడా సహారా ఇండియా అధికారులు స్పందించలేదు. పర్మనెంట్ లోకాదాలత్ తో వినియోగదారుడి కేసు డాక్యుమెంట్స్ పరిశీలించి వినియోగదారులు వాదన తో ఏకీభవిస్తూ వినియోగదారుడు చెల్లించిన 52,000 ను 6% వడ్డీతో 2022 ఫిబ్రవరి 25 నుండి చెల్లించాలని అదనంగా 2,000 రూపాయలు పిటిషన్ ఖర్చు నిమిత్తం చెల్లించాలని ఆదేశిస్తూ తీర్పు చెప్పారు. సహారా ఇండియా వలన మచిలీపట్నంలో చాలామంది మోసపోయారని పర్మినెంట్ లోక్ అదాలతో కేసు దాఖలు చేయడం వలన తనకు న్యాయం జరిగిందని ఫిర్యాది షేక్ సలీం సంతోషం వ్యక్తం చేశారు.



### చల్లా రాజు మరణం బాధాకరం

**గన్నవరం, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ :** టిడిపి అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్న రాజు ఆకస్మిక మరణం బాధాకరమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు విచారం వ్యక్తం చేశారు. గన్నవరం మండలం చిన్నావుటపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు చల్లా రాజు (45) మంగళవారం రాత్రి చిన్నావుటపల్లి పిన్నమనేని వైద్యశాల వద్ద జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని తీవ్రగాయాల పాలై దుర్మరణం చెందారు. రాజు మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే యార్లగడ్డ బుధవారం ఉదయం చిన్నఆవుటపల్లి చేరుకొని రాజు మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజు గౌరవార్థం భౌతికకాయంపై తెలుగుదేశం పార్టీ జెండా కప్పారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, టిడిపి నాయకులు మేడేపల్లి రమ బోడపాటి రవి, అన్నే హరికృష్ణ, బండి భాస్కర్, సూరిబోయిన రాంబాబు, సర్నాల బాలాజీ, కాటూరి విజయభాస్కర్, గండేపూడి నితీష్ మాతంగి వెంకటేశ్వరరావు, కొమ్మారెడ్డి రాజేష్, యనమదల సతీష్, తదితరులు రాజు మృతదేహానికి నివాళులర్పించారు.

### తహసీల్దారు కార్యాలయంలో రికార్డులు తనిఖీ



**గన్నవరం, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం మధ్యాహ్నం గన్నవరం మండలంలోని తహసీల్దారు కార్యాలయాన్ని సందర్శించి పలు రిజిస్టర్లు, దస్త్రాలను తనిఖీ చేశారు. వివిధ అంశాలకు సంబంధించిన రిజిస్టర్లు, నెలవారి నివేదికలు, పలు సర్వేల పురోగతి, కార్యాలయంలోని ఖాళీ పోస్టులు తదితర వివరాలపై తహసీల్దారును అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఆయన సిబ్బంది అటెండెన్స్, మూమెంట్, బౌండెడ్ లేబర్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) అర్జీల రిజిస్టర్లు, డిప్యూటీ తహసీల్దారు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ల వ్యక్తిగత రిజిస్టర్లు, మండల సర్వేయర్ల రిజిస్టర్లు, డిస్పాచ్ రిజిస్టర్, పే బిల్, ట్రెజరీ రీకన్సిలేషన్, ట్రెజరీ బిల్ రిజిస్టర్, టూర్ ప్రోగ్రాం, ల్యాండ్ అక్విజిషన్, ల్యాండ్ ఎన్క్రోచ్మెంట్ యాక్ట్, ఆర్ ఓ ఆర్, కోర్టు కేసుల హౌస్ సైట్స్ తదితర రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. రిజిస్టర్లను పెండింగ్ లో ఉంచకుండా ఏ రోజుకా రోజు అప్డేట్ చేసుకోవాలని ఆయన అధికారులను, సిబ్బందికి ఈ సందర్భం గా సూచించారు. కలెక్టర్‌తో పాటు మండల తహసిల్దార్ కేవీ శివయ్య, డి ప్యూటీ తహసీల్దారు భవాని, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

### రిటైర్డ్ ఎంఈఓ సీతారామరాజు కన్నుమూత



**పామర్రు మేజర్ న్యూస్ :** పామర్రు మండల విద్యాశాఖ అధికారిగా పనిచేసి పదవీ విరమణ చేసిన నున్న సీతారామరాజు బుధవారం సాయంత్రం కన్ను మూశారు. పామర్రులోని యలమర్రు రోడ్‌లో ఏఎన్ఎం స్కూల్ సమీపంలో గల స్వగృహంలో ఆయన మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు తమ సం తాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు. పామర్రులోని మానవత స్వచ్ఛంద సంస్థ, కళాపరిషత్ సంస్థల ప్రతినిధులు ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించారు.

## కోటక్ మ్యూచువల్ ఫండ్ వార్షిక మార్కెట్ ఔట్‌లుక్ 2026

## నిర్మాణాత్మక ధోరణులతో ఆదాయ వృద్ధి

**విజయవాడ, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ :** కోటక్ మహీంద్రా ఆసెట్ మేనేజ్ మెంట్ కంపెనీ లిమిటెడ్ ("కె.ఎం.ఎ.ఎం.సి." / "కోటక్ మ్యూచువల్ ఫండ్") ఈ రోజు మార్కెట్ అవుట్‌లుక్ 2026 నివేదికను విడుదల చేసింది. ఈ నివేదికలో రాబోయే సంవత్సరంలో భారత్ ఆర్థిక మార్కెట్లను ప్రభావితం చేసే మాక్రో-ఆర్థిక పరిస్థితులు కీలక పెట్టుబడి ధోరణులపై సమగ్ర దృష్టి అందిం చబడింది. ఈ రిపోర్ట్ ఈక్విటీలు, ఫిక్స్‌డ్ ఇన్‌కమ్, వివిధ థీమాటిక్ రంగాల్లో ఉన్న అవకాశాలను రేఖాంకితం చేస్తూ, పెట్టుబడిదారులు జాగ్రత్తగా గమనించాల్సిన గ్లోబల్, దేశీయ తరంగాలను కూడా హైలైట్ చేస్తుంది. ఈ సందర్భం గా నీలేష్ షా, మేనేజింగ్ డైరెక్టర్, కోటక్ మహీంద్రా ఎ.ఎం.సి., మాట్లాడుతూ 2026 వ ఆర్థిక సంవత్సరంలో ఈక్విటీ రిటర్నులు ప్రధానంగా ఎర్నింగ్స్ గ్రోత్ ఆధారంగా ఉంటాయి. 27వ ఆర్థిక సంవత్సరంలో ఇండియా ఇంక్, రెండం కెల వృద్ధి సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ స్థిరత విదేశీ పోర్ట్‌ఫోలి యో ఇన్వెస్టర్లను ఆకర్షించి, మార్కెట్ లిక్విడిటీకి బలం చేకూర్చే అవ కాశం ఉంది. మిడ్‌క్యాప్స్, లార్జ్, చిన్న క్యాప్స్ కంటే మెరుగైన ప్రదర్శన చూపగలవు, అయితే అవి చూపే ముందంజ చాలా విస్తృతంగా ఉండకపోవచ్చు. సెంట్రల్ బ్యాంకుల నిరంతర బంగారం కొనుగోళ్ల వల్ల బంగారం, వెండి ధరల్లో కూడా పెరుగుదల కొనసాగే అవకాశాలు ఉన్నాయి. పెట్టుబడిదారులు తమ రిటర్నులపై అంచనాలను కొంచెం తగ్గించుకుని, మారుతున్న మార్కెట్ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవడానికి సమ తుల్యతతో కూడిన, విభిన్న ఆస్తులలో పెట్టుబడి చేసే వ్యూహాన్ని అనుసరించడం ఉత్తమం."

**2026 కోసం ప్రధాన ఈక్విటీ పెట్టుబడి థీమ్స్**

**1.ఆర్థిక సేవల రంగం**

**- వృద్ధి, లాభదాయకతలో మెరుగుదల**

క్రెడిట్ వృద్ధి మళ్లీ వేగం అందుకోవడం ప్రారంభమైందని, దాంతో రుణాల జారీ కార్యకలాపాలు మెరుగైందని సూచిస్తోంది. ఈ పెరుగుదల క్రెడిట్–టు–డిపాజిట్ అనుపాతం పెరుగుదలలో కూడా కనిపిస్తోంది. బలమైన ఫండమెంటల్స్, మెరుగైన క్యాపిటల్ అడిక్వసీఇవన్నీ ఆరోగ్యకరమైన క్రెడిట్ వృద్ధికి తోడ్పడుతున్నాయి. రిటర్న్ రేషియోలు స్థిరంగా, బలంగా ఉండడం వలన ఈ రంగం దీర్ఘకాల పెట్టుబడిదారులకు ఆకర్షణీయంగా మారుతోంది. క్రెడిట్, డిపాజిట్ వృద్ధి మధ్య అంతరం తగ్గడం వల్ల మార్జిన్ ప్రెషర్ తగ్గి, బ్యాంకుల లాభదాయకతకు మద్దతు లభించే అవకాశం ఉంది.

**2. వినియోగ ఉత్సాహం**

**- వేగం అందుకుంటున్న పెరుగుదల**

ఆదాయాల పెరుగుదల, జి.ఎస్.టి. సంస్కరణలు, పండుగల డిమాండ్ కలిసి వినియోగాన్ని బలంగా పునరుద్ధరించేందుకు దోహదపడుతున్నాయి. గ్రామీణ ప్రాంత ప్రజల తలసరి ఆదాయం ఇప్పటికే 20001 అమెరికా డాలర్ల మార్క్‌ను దాటి, సాధారణంగా అధిక డిస్క్రిషనరీ ఖర్చులను ప్రేరేపించే కీలక దశకు చేరుకుంది. ఇది ఆటోమొబైల్ వంటి రంగాలకు అనుకూలం. రెండు చక్రవాహనాలు, ప్యాసింజర్ వాహనాల విషయంలో గ్లోబల్‌గా అత్యల్ప ప్రవేశం ఉన్న మార్కెట్లలో భారత్ ఒకటి. పెరుగుతున్న ఆశలు, జి.ఎస్.టి. పన్ను రాయితీలు, మితమైన ద్రవ్యోల్బణం, గ్రామీణ పునరుద్ధరణ ఇవన్నీ వాహనాల డిమాండ్‌ను మరింత పెంచనున్నాయి. ఇప్పటికే నెలవారీ అమ్మకాల ధోరణులు ఈ వేగాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి అంటే వినియోగం మరింత బలపడుతున్నదని, అలాగే ప్రీమియమైజేషన్ వైపు నిర్మాణాత్మక మార్పు జరుగుతున్నదని సంకేతాలు ఇస్తున్నాయి.

## వైజేఆర్డీఎంఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్ మేళా



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** మచిలీపట్నంలో గల వైజేఆర్డీఎంఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 5న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ టి. రవికుమార్ తెలిపారు. ఈ మేరకు కళాశాలలోని ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో రవికుమార్ ఈ జాబ్ మేళా వివరాలను వెల్లడించారు. 2024 – 25 సంవత్సరంలో ఉత్తీర్ణులైన డిగ్రీ విద్యార్థులతో పాటు అంతకుముందు ఉత్తీర్ణులైన డిగ్రీ హోల్డర్స్ అందరూ ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి అభ్యర్థులు తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణరావుతోపాటు కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, వై జే ఆర్ డి ఎం ఎస్ ప్రెసిడెంట్ పి వి రావు తదితరులు హాజరవుతారని ప్రిన్సిపాల్ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి నాగజ్యోతి, హెచ్ ఓ డి, ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ జే ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని రెడ్డిగూడెం జడ్పీ హై స్కూల్ ఆవరణంలో గల భవిత సెంటర్‌లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి పి రమేష్ బాబు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు భవిత సెంటర్‌లో అనేక అవకాశాలు ఉన్నాయని భవిత సెంటర్లో జరుగుతున్న కార్యక్ర మాల గురించి తల్లిదండ్రులకు వివరించారు, భవిత కేంద్రములో ఉన్న ఉపయోగాలు దివ్యాంగులు ఉపయోగించుకోవాలని ఆ తల్లిదండ్రులకు తెలిపారు. కూనప రాజు పర్వ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి ప్రసాద్ మాట్లాడుతూ వికలాంగులు ఫిజికల్ గా వికలాంగులే కానీ వాళ్ళ మైండ్ చాలా షార్ప్‌గా పని చేస్తుందని ఓ దివ్యాంగురాలు ఐఏఎస్ సాధించారని ఆయన తెలిపారు,, ఫిజియోథెరపీ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వికలాంగులైన పిల్లలకు ఫిజియోథెరపీ చాలా ఉపయోగపడుతుందని ప్రతి మంగళవారం భవిత సెంటర్‌లో జియో తెరపై జరుగుతుందని వికలాంగులైన పిల్లలను తల్లిదండ్రులు ఫిజియో తెరఫీ సెంటర్ కి తీసుకువచ్చి ఫిజియోథెరపీ చేయించవలసిందిగా తల్లిదండ్రులకు తెలిపారు, ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని దివ్యాంగులకు ఆటల పోటీలో నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగిందని ఐ ఈ ఆర్ పి షేక్ జాన్ బి, కె ఎస్తేరు రాణి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ డి ఎస్ ఎస్ ఎం సుబ్బారావు, రెడ్డిగూడెం మెయిన్ స్కూల్ శ్రీనివాస్ మాస్టారు, తల్లిదండ్రులు, పెద్దలు, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఎ.కొండూరు మండలం భవిత సెంటర్ కంభంపాడులో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి2 ఇ. ఎల్. కేశవరావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం భవిత సెంటర్లు ఏర్పాటు చేసి దివ్యాంగ విద్యార్థులకు ప్రతివారం ఫిజియోథెరపీ క్యాంప్, ఉచిత విద్య,మెడికల్ అసెస్మెంట్ క్యాంపు, భవిత సెంటర్ కు వచ్చే పిల్లలకు రవాణా భత్యం, ఎస్కార్ట్ అలవెన్స్ నేరుగా విద్యార్థులు తల్లిదండ్రుల ఖాతాలకు అందిస్తున్నామన్నారు. దివ్యాంగ విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను ఉచితంగా అందించడానికి ఇటీవల క్యాంపు కూడా నిర్వహించారన్నారు. ప్రభుత్వం దివ్యాంగ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని భవిత సెంటర్ కు విద్యార్థులను పంపించాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్జునరావు, పాఠశాల సిబ్బంది, ప్రత్యేక ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# నేటి నుండి పైడమ్మ అమ్మవారి జాతర ప్రారంభం






**పెడన,మేజర్ న్యూస్:** పట్టణంలో వేంచేసి ఉన్న గ్రామ దేవత కొలుచు వారి కొంగు బంగారమైన శ్రీ పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని నేటి నుండి ప్రారంభం కానున్నాయని ఆలయ కార్యనిర్వహణాధికారి గోవాడ వెంకట కృష్ణారావు, వ్యవస్థాపక ధర్మకర్త దాసు వాయునందన రావు తెలిపారు. ఈ మేరకు ఈ ఆలయ జాతర మహోత్సవాలు నేటినుండి 11 రోజులు కొనసాగుతాయని అంటే 14 వ తారీకు వరకు జరుగుతాయని అన్నారు. ఈ సందర్భంగా ఈవో, వ్యవస్థాపక ధర్మకర్త అమ్మవారి వెలసిన తీరు మహిమ వివరిస్తూ పూర్వము 16 శతాబ్దంలో పైడమ్మ అమ్మవారు తోట వారి ఆడపడుచుగా జన్మించి దాసు వారి కోడలుగా పేరుగాంచినదని, అమ్మవారు ఒకానొక రోజున పెడన గ్రామంలో గల కృష్ణమ్మ అను నామకరణము గల బావి దగ్గర నీళ్లు తెచ్చుకొనుటకు వెళ్ళగా అచ్చట కొంతమంది పోకిరి వారు ఒక స్త్రీని దుర్భాషలాడుతూ అసభ్యకరమైన మాటలతో నిందించుచుండగా ఆ మాటలు అమ్మవారు వినలేక బాధపడుతూ భూదేవి మాతను నీలో ఐక్యము చేసుకోవలసినదిగా అమ్మవారిని ప్రార్థించి బావిలో దూకినారని చెప్పినారు. అప్పుడు భూదేవి కరుణించి అమ్మవారి తనలోని ఐక్యము చేసుకొనుటకు క్షణములో భూమి కనిపించగా శ్రీ పైడమ్మ అమ్మవారు భూదేవి మాత ఒడిలోకి చేరినారు. కాలక్రమమైన కొంతకాలము గడపగా ప్రస్తుతం ఉన్న పైడమ్మ ఆలయము వెనుక భాగము గల చెరువులో అమ్మవారి శిలా రూపం అయి ఉన్నది పెడన గ్రామాలకు చెందిన వ్యవసాయపు కూలీలు వ్యవసాయ పనులు చేసుకొనుటకు పరిసర గ్రామాల నుండి వచ్చి కూలివారు ఆ చెరువులో బట్టలు ఉతుకుకొనుచుండగా శిలా రూపము అయి ఉన్న అమ్మవారి రాత్రి విగ్రహం మీద ఒక స్త్రీ బట్టలు ఉతుకుచుండగా ఇంతలో ఒక స్త్రీ పైన గణాసారి రూపంలో ఉల్లాసముతో ఒంటి మీదకు పూని వచ్చి పుట్టింటివారైన తోట వంశీయులు అత్తింటివారైన దాసు వంశీలను ఇచ్చుట గుడి కట్టించి ప్రతి సంవత్సరం మార్గశిర శుద్ధ పౌర్ణమి నాడు మొదలుకొని 11 రోజుల శ్రీ అమ్మవారి ఉత్సవాలు జరిపించవలసినదిగా గణ స్వారీ ద్వారా చెప్పి ఉన్నట్లు ప్రచారంలో ఉన్నది. 1925వ సంవత్సరంలో శ్రీ పైడమ్మ అమ్మవారు దేవాలయమును దాసు వెంకటాచలం తోట రామయ్య పునర్నిర్మాణము చేసి ఉన్నారు. అప్పటినుండి తోట వంశీయులు దాసు వంశీయులు పూజాది కార్యక్రమాలు నిర్వహించుచున్నారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో శిడిబొమ్మకు చాలా ప్రాధాన్యత కలదు పూర్వం శిడిబొమ్మగా మనిషిని ఉపవాసం ఉంచి ఆ మనిషి శిడిబొమ్మగా ఎడ్ల బండికి కట్టి ఊరేగించుకుంటూ ఆలయమునకు వచ్చి మొక్కుబడులు తీర్చుకునేవారు. బ్రిటిష్ వారి ప్రభుత్వ పాలనలో అప్పటి జిల్లా కలెక్టర్ అమ్మవారి దర్శనార్థమై ఆలయానికి వచ్చి శిడి బండికి మనిషిని కట్టిన కట్టు ఆచారము భయంకరంగా ఉన్నదని ఆ పద్ధతికి స్వస్తి చెప్పి శిడి బండికి శిడిబొమ్మలుగా బొమ్మలను కట్టవలసినదిగా ఆదేశాలు జారీ చేసి ఉన్నారని నానుడి.

ఆనాటి నుండి నేటి వరకు బొమ్మలను కట్టి మొక్కులు తీర్చుకుంటున్నారు సంతానము లేని వారు ఆలయం చుట్టూ పానాసారము పడిన వారికి సంతానం కలుగును అనే నమ్మకం వాడుకలో కలదు. ఇప్పటికీ పూర్వాచారము ప్రకారము అమ్మవారి అలంకార రంగులు పూర్తి అయిన తర్వాత బందరు నుండి ఊరేగింపుగా మార్గశిర పౌర్ణమి రోజున కృష్ణమ్మ బావి దగ్గర దాసువారి నైవేద్యము మహా నివేదనముగా అమ్మవారికి సమర్పించి తదుపరి ఘటం గుడి వద్ద తోటవారు నైవేద్యములు సమర్పించిన తదుపరి పుట్టింటి వారైనా తోటవంశీయులు కృష్ణమ్మ బావి దగ్గర పూజారి కార్యక్రమాలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చి తదుపరి అమ్మవారిని దేవాలయంలో ప్రవేశపెట్టురు. అమ్మవారికి 11 రోజులు జాతర మహోత్సవాలలో 5,7,9,10,11 రోజులు అత్యంత ప్రీతిపాత్రమైన రోజులు. ఆ రోజులలో చాలామంది భక్తులు తమ తమ మొక్కుబడులను తీర్చుకొనుట ఆనవాయితీగా వచ్చుచున్నది అమ్మవారి పది రోజులు జాతర మహోత్సవాల నిర్వహించిన తదుపరి 11వ రోజున అత్తింటి వారైనా దాసు వారి ఇంటి దగ్గర నుండి మహా నైవేద్యమును మేళతాళాలతో తీసుకువచ్చి సమర్పిస్తారు అనంతరం అమ్మవారికి మేళతాళాలతో విద్యుత్ దీపాలంకరణలతో బాణాసంచెలతో ఆలయం నుండి తొలుత అత్తవారైన దాసు వారి ఇంటికి తీసుకువచ్చి వడిమాల కట్టించుకుని పూజాది కార్యక్రమాలు నిర్వహించి తదుపరి తమ్ముడైన పోతురాజు ఆలయమునకు వెళ్లి పూజాది హారతులు అందుకుని తదుపరి పూర్వాచారము ప్రకారము పుట్టింటి వారైనా తోట వారి ఇంటికి వచ్చి వడిమాల కట్టించుకుని అతి వైభవముగా గ్రామోత్సవము జరుపుకుని గటం గుడి దగ్గరకు వెళ్లి హారతులు అందుకుని ఆలయంలోకి ప్రవేశించెను. తదుపరి ఆలయమునందు అమ్మవారికి ఊయల సేవ అనంతరం మంగళహారలతో ఉత్సవం పూర్తి సమాప్తి చెబుతారు.

## శ్రీ సువర్చల ఆంజనేయవారి దేవస్థానంలో,హనుమన్ వ్రతం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం శ్రీ సువర్చల ఆంజనేయవారి దేవస్థానంలో పౌర్ణమి ముందు వచ్చే మార్గశిర సిద్ధ త్రయోదశి హనుమన్ వ్రతంను బుధవారం భక్తులు నిర్వహించారు. పురాణాల ప్రకారం లంకలో సీతమ్మవారు మార్గశిర సిద్ధ త్రయోదశి నాడు హనుమన్ వ్రతం చేయడంతో విజయం వరించిందని తెలుపుతున్నాయి. అలానే ఈ వ్రతం ఆచరించడం వల్ల భార్యా భర్తలకు అన్ని విషయాల్లో మంచి జరుగుతుందని మార్గశిర సిద్ధ త్రయోదశి నాడు ఈ వ్రతాన్ని ఆచరించడం సాంప్రదాయం. ఈ వ్రతంలో శ్రీ సువర్చల ఆంజనేయవారి దేవస్థానంలో 100 మంది దంపతులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఈవో తికిశెట్టి మోహన్ రావు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన స్వామి వారి ఉత్సవమూర్తులను ఊరేగింపులో భక్తులు పాల్గొన్నారు. ఈ



కార్యక్రమంలో శ్రీ సువర్చల ఆంజనేయవారి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఆలపాటి రమేష్, శివ నాగేశ్వరరావు, ఉమాదేవి,సురేష్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పివి ఫణి కుమార్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం : యార్లగడ్డ

**గన్నవరం మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రైతాంగ శ్రేయస్సే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బుధవారం ఉదయం విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో యార్లగడ్డ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం తమకూటమి ప్రభుత్వం ఇతోదికంగా నిధులు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6,310 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. 90 శాతం రాయితీపై బిందు సేద్యం ద్వారా రూ. 1654 కోట్ల రూపాయలు లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు 2027 ఖరీఫ్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని భరోసా ఇచ్చారు. రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనడంతో పాటు 24 గంటల్లో రైతులు ఖాతాలో ధాన్యం డబ్బులు జమ చేస్తున్న ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం పక్కన పెట్టిన రాయితీపై వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన



వెంటనే పునరుద్దరించి రైతులకు ట్రాక్టర్లు, స్ప్రేయర్లు ఇతర వ్యవసాయ ఉపకరణాలను రాయితీపై ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, గ్రామ సర్పంచ్ గండికోట సీతయ్య, మాజీ ఎంపిపి తోడేటి రూబెన్,నాయకులు జోగా శివకుమారి, కోనేరు సందీప్, తెలుగు యువత అధ్యక్షుడు చల్లగాలి సునీల్ కుమార్,మండల రాజేష్, చిలువూరి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు కోసం భూములు పరిశీలన



జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ : మండలంలో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు కోసం భారత్ డైనమిక్స్ లిమిటెడ్ సిఎండి ఏ. మాధవరావుతో కలిసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) భూములను పరిశీలించారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో డిఫెన్స్ క్లస్టర్ స్థాపనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సూచనపై భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) ఉన్నతాధికారులు బుధవారం పర్యటించారు. శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), బృందంలో బిడిఎల్ సిఎండి ఏ. మాధవరావు, జీఎం ఎస్. సత్యనారాయణ, ఏపీఐఐసీ అధికారులు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. బుధవారం వారి బృందం వేదాద్రి, జయంతిపురం పరిసర ప్రాంతాల్లో డిఫెన్స్ క్లస్టర్‌కు అనువైన భూభాగాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించింది. భూముల స్థితి, రోడ్డు సౌకర్యాలు, నీటి లభ్యత, పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన ఇతర మౌలిక వసతులు వంటి కీలక అంశాలపై అధికారులు ప్రత్యక్షంగా అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా డిఫెన్స్ అధికారులు మాట్లాడుతూ భూములన్నింటినీ పూర్తిగా పరిశీలించాము. డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు కోసం అవసరమైన అన్ని అనుకూల-ప్రతికూల పరిస్థితులను విశ్లేషిస్తున్నాము. సాంకేతిక మూల్యాంకనం పూర్తయ్యాక ప్రాజెక్ట్‌కు సంబంధించిన తదుపరి కార్యాచరణను ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే ప్రాథమిక పరీక్షలతో పాటు భూసామర్థ్యాన్ని నిర్ధారించడానికి సాయిల్ టెస్టింగ్ నిర్వహించాలని నిర్ణయించామని, రాబోయే 15 రోజుల్లో సాంకేతిక విభాగాలు మళ్లీ వచ్చి మరిన్ని లోతైన పరిశీలనలు చేస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుతో జగ్గయ్యపేట నియోజకవర్గం పరిశ్రమల కేంద్రంగా మారే అవకాశం ఉందని,వేలాది మంది యువతకు నేరుగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కలుగుతాయని,చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందుతాయని,ప్రాంత ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. అలాగే డిఫెన్స్ శాఖ అత్యంత వేగంగా స్పందించి క్షేత్రస్థాయికి రావడం చాలా సంతోషకరమని, ఇది ప్రభుత్వాల మధ్య సమన్వయపూర్వక కృషి ఫలితమని అన్నారు. ఈ మహత్తర ప్రాజెక్ట్ జగ్గయ్యపేట నియోజకవర్గానికి రావడంలో కీలక పాత్ర పోషించిన నారా చంద్రబాబు నాయుడుకి, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)కి, మంత్రి నారా లోకేష్ కి ఎమ్మెల్యే తాతయ్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలకృష్ణ, తహసీల్దార్ మనోహర్, ఎంపీ కార్యాలయం నుండి మోహన్ బాబు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గన్నవరంలో అరాచకానికి కాలం చెల్లింది : యార్లగడ్డ

విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ : గన్నవరం నియోజకవర్గంలో గత కొన్నేళ్లుగా వేళ్ళూనుకున్న అరాచకాలకు, ప్రైవేటు పంచాయతీలకు చరమగీతం పాడిన గన్నవరం ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని ప్రజల ఆకాంక్షల మేరకు గన్నవరాన్ని అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో బుధవారం ఉదయం పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో యార్లగడ్డ పాల్గొన్నారు. రూ. 78 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో 1.28 లక్షల లీటర్ల సామర్థ్యంగల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి, రూ. 6 లక్షలు గ్రామపంచాయతీ నిధులు, రూ. 6లక్షల మండల పరిషత్ నిధులతో చేపట్టిన క్రికెట్ బాక్స్ నిర్మాణానికి, రూ. 20.60 లక్షల మండల పరిషత్ నిధులతో చేపట్టిన ఐదు సిమెంట్ రోడ్లకు వెంకట్రావ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరంలో అరాచక పాలన అంతమయి అభివృద్ధి పాలన సాగుతుందని తెలిపారు. రెవెన్యూ అధికారులు సహకారంతో గత పాలకులు ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్నారని ప్రభుత్వ భూములు ఆక్రమిస్తుంటే స్థానికులు చోద్యం చూస్తుండటం సరికాదన్నారు. గతంలో పనిచేసిన తాసిల్దారులు అక్రమార్కులకు సహకరించి కోట్ల రూపాయల కూడ పెట్టారని ఆరోపించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలను అడ్డుకోవాల్సిన బాధ్యత స్థానికులపై ఉందన్నారు. ఆక్రమణలపై అధికారులకు లేదా తమ కార్యాలయంలో సమాచారం ఇవ్వాలని యార్లగడ్డ కోరారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలను విడగొట్టేందుకు ప్రభుత్వం కమిటీ నియమించిందని ఆక్రమణల వివరాలను కమిటీకి అందజేయాలని ప్రజల కు సూచించారు. గ్రామీణ ప్రాంత యువతలోని క్రీడా సామర్థ్యాన్ని వెలికి తీసేందుకు పలు చోట్ల గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో క్రికెట్ బాక్సులు ఏర్పాటు చేస్తున్నట్లు యార్లగడ్డ వివరించారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్న అభిప్రాయం వ్యక్తం చేసిన యార్లగడ్డ ఈ మేరకు గన్నవరం నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. పి.నైనవరం గ్రామంలో కృష్ణా యూనివర్సిటీ పీజీ సెంటర్ ఏర్పాటు కు ఇప్పటికే ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని స్థానికుల విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించిన యార్లగడ్డ కోలిండియా సంస్థ యాజమాన్యంతో మాట్లాడి సిఎస్ఆర్ నిధులు తెచ్చేందుకు ప్రయత్నిస్తానని, లేదా ఎంపీతో మాట్లాడి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ గండికోట సీతయ్య మాట్లాడుతూ...ఎన్నో ఏళ్ళ కల నేడు నెరవేరింది. మంచినీళ్ల లేక ఈ ప్రాంతాన్ని ఖాళీ చేసి వెళ్ళిపోయే వాళ్ళు చూసి నా మనస్సు చలించిపోయిందని చెప్పారు.



ఎన్నికల సమయంలో మాట ఇచ్చినట్లుగానే మన గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సహకారంతో ఈ రోజు మంచి నీటి ట్యాంక్ శంకుస్థాపనకు రావటం, యువతకు క్రికెట్ బాక్స్ ఏర్పాటు చేయడానికి,గ్రామంలో సి సి రోడ్లు శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. నా మీద ఎన్ని కేసులు పెట్టినా,నన్ను ఎంత ఇబ్బందులకు గురిచేసిన గ్రామ అభివృద్ధి ముఖ్యోద్దేయంగా పనిచేస్తామని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్,లోకేష్ బాబుకు, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు సర్పంచ్ సీతయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు గొద్దళ్ల చిన్న రామారావు, గ్రామ సర్పంచ్ గండికోట సీతయ్య,మాజీ ఎంపీపీ తోడేటి రూబెన్, ఎంపీటీసీ జోగా శివకుమారి,నాయకులు కోనేరు సందీప్,గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షుడు మండల రాజేష్,తెలుగు యువత అధ్యక్షుడు చల్లగాలి సునీల్ కుమార్, ధూళిపాళ్ల దేవేంద్రరావు,చిలుకూరి ప్రభాకర్, నైనవరం టిటిపి అధ్యక్షుడు బెజవాడ రామకృష్ణ,నబీ,అప్పారావు,శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

## హరే కృష్ణ గురుకుల్ స్కూల్ ద్వారా చేస్తున్న కృషి అభినందనీయం



మచిలీపట్నం మేజర్ న్యూస్ : విద్యార్థులకు నైతిక విలువలు పెంపొందించే విధంగా పల్లపాటి సుబ్రహ్మణ్యం హరే కృష్ణ గురుకుల్ స్కూల్ ద్వారా చేస్తున్న కృషి అభినందనీయమని బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ అన్నారు. హరే కృష్ణ గురుకుల్ స్కూల్‌లో గల స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులతో పల్లపాటి సుబ్రహ్మణ్యం సమావేశాన్ని నిర్వహించి పల్లపాటి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ చిన్నతనం నుండి విద్యార్థులకు నైతిక విలువలు క్రమశిక్షణ అలవాటు చేసేందుకు గాను హరే కృష్ణ గురుకుల్ పాఠశాల ఏర్పాటు చేశామని అన్నారు.ముఖ్యంగా ధర్మ పరిరక్షణలో భాగంగా విద్యార్థులకు చిన్నతనం నుండి మన ధర్మం తెలిసే విధంగా శ్లోకాలు, పద్యాలు నేర్పుతూ చిన్నతనం నుండి విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ మహాభారతంలో భాగమైన భగవద్గీత గ్రంథం ఎంతో పవిత్రమైనదని అలాంటి భగవద్గీత శ్లోకాలు చిన్నతనం నుండి విద్యార్థులకు హరే కృష్ణ గురుకుల్ స్కూల్ ద్వారా నేర్పించడం అభినందనీయం అన్నారు. భగవద్గీత మనిషిని లోక సంబంధిత కష్టాల నుండి ఆధ్యాత్మిక జగత్తు వైపు నడిపించే మార్గదర్శిని అన్నారు. భగవద్గీత కేవలం మతపరమైన గ్రంథం మాత్రమే కాకుండా, సమతుల్యమైన జీవనం ఎలా సాగించాలో చెప్పన్న ఆత్మ పరిశీలన గ్రంథం కూడా అన్నారు.భగవద్గీత ఉపదేశాలు కాలాంతరాల్ని దాటి నేటికీ ప్రతి వ్యక్తి జీవితానికి వర్తిస్తాయి. మంచి నిర్ణయాలు తీసుకోవడంలో మనసును స్థిరపరచడంలో, జీవిత సత్యాలను గ్రహించడంలో ఇది ఎంతో ఉపయుక్తం అన్నారు. చిన్నతనం నుండి విద్యార్థులకు మన ధర్మం ఆచరించే విధంగా భగవద్గీత శ్లోకాలు, పద్యాలు హరే కృష్ణ గురుకుల్ స్కూల్ ద్వారా నేర్పుతూ పల్లపాటి సుబ్రహ్మణ్యం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు భగవద్గీత పుస్తకాలను పల్లపాటి సుబ్రహ్మణ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వేముల బుజ్జి, తలారి రాంబాబు, అయోధ్య రామయ్య, ఊకంటి రాంబాబు పాల్గొన్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం



మైలవరం, మేజర్ న్యూస్: మైలవరం రామకృష్ణ కాలనీలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ హనుమద్వ్రతం పురస్కరించుకొని బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గత నెల 29 నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృతం, సుందరకాండ పారాయణం, భగవద్గీత పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించినట్లు దేవాలయ కమిటీ వారు తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని దేవాలయ కమిటీ అధ్యక్షులు జులూరు మురళీమోహనరావు, సెక్రటరీ తోకల సత్యనారాయణ, భక్త బృందం వారు పర్యవేక్షించారు.

## అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంలో ఐడిసి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని



జి.కొండూరు మేజర్ న్యూస్ : జి.కొండూరు మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ పాఠశాలలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని పాల్గొని మనం ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే వైకల్యం అడ్డంకి కాదని, అంగ వైకల్యం మీకు అడ్డు కాదని ఎందరో మహానుభావులు ఉన్నత స్థాయిలో ఉన్నారని చెప్పారు, అంగ వైకల్యం కలిగిన పిల్లలను ఎంతో శ్రద్ధగా చూసుకుంటున్న తల్లిదండ్రులు, టీచర్లకు అభినందనలు తెలిపారు, వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారి ఉన్నతికి దోహదం చేస్తున్నారని కొనియాడారు, అనంతరం పాఠశాల అధ్యాపకులను ఘనంగా సన్మానించి, విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేములకొండ తిరుపతమ్మ విద్యాశాఖ అధికారులు పజ్జూరు నరసింహారావు పాల్గొన్నారు.

## కోటి సంతకాల కార్యక్రమం ప్రారంభించిన ఎంపీపీ



జి.కొండూరు మేజర్ న్యూస్ : మండలంలోని జి. కొండూరు గ్రామము మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు,మాజీ మంత్రి వర్యులు జోగి రమేష్ ఆదేశాలమేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "కోటిసంతకాల సేకరణ", రచ్చబండ కార్యక్రమాన్ని ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ, సర్పంచ్ మండల అరుణ నాయకులతో కలిసి ప్రారంభించారుఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ, గ్రామ సర్పంచ్ మండల అరుణ,గ్రామ పార్టీ అధ్యక్షులు వేములకొండ విష్ణు, ఎన్టీఆర్ జిల్లా రైతు విభాగం కార్యదర్శి పజ్జూరు తిరుపతి రావు,నీలపాలముత్తయ్య, ఎస్.కె.బాజీ,గోవర్ధన్, రామిరెడ్డి, పజ్జూరు శ్రీకాంత్, దొప్పల రాంబాబు, ఉండ్రకొండ నాగరాజు, పజ్జూరు కృష్ణరావు,సైదులు, వేములకొండ టినా కాంత్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## లండన్‌లో పీజీ పట్టా అందుకున్న జడ్పిటిసి సభ్యులు మందా జక్రి కుమారుడు మందా దిలీప్ కుమార్



జి.కొండూరు మేజర్ న్యూస్ : జి. కొండూరు మండలం వైయస్సార్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. కొండూరు జడ్పిటిసి సభ్యులు మందా జక్రధరరావు (జక్రి ) కుమారుడు మందా దిలీప్ కుమార్. లండన్ లోని రావెన్స్ బోర్న్ విశ్వవిద్యాలయం నుండి ఆధ్యాపకులు ప్రముఖులచే పీజీ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు మందా జక్రధరరావు కి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవుడు దీవెనలు మీ అందరి ఆశీస్సులు దిలీప్ కుమార్ పై ఉండాలని జక్రి తెలియజేశారు.

# కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రయోగాత్మక పంటలు పరిశీలన



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** రైతన్నా మీకోసం పంచ సూత్రాలు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుతాయని స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం ఘంటసాలలోని రైతు సేవా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. సీఎం చంద్రబాబు నిర్వహించిన రైతన్నా మీ కోసం సభ లైవ్ తిలకించారు. తమ ప్రభుత్వం వైసీపీ రైతులకు పెట్టిన అప్పు తీర్చటంతో పాటు గత రెండేళ్లుగా ధాన్యం సొమ్ము 24 గంటల్లో చెల్లించి రైతు పక్షపాత ప్రభుత్వంగా పని చేస్తోందన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తెచ్చి సాగు సులభతరం చేస్తోందన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు ఎదురైన నష్టాలు పునరావృతం కాకుండా కూటమి ప్రభుత్వం అనునిత్యం రైతులకు అండగా నిలుస్తోందన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధికి తోడ్పాటునిస్తోందన్నారు. గత ప్రభుత్వం అమూల్ సంస్థను తెచ్చి గ్రామీణ పాల ఉత్పత్తిదారుల సంఘాలను ఇబ్బంది పెడితే కూటమి ప్రభుత్వం పంటతో పాటు పాడిని కూడా ప్రోత్సహిస్తూ వ్యవసాయం లాభసాటిగా మార్చుతోందన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషి విజ్ఞాన కేంద్రం సందర్శించారు. కేవీకేలో ప్రయోగాత్మక, నూతన, సేంద్రీయ విధానాల్లో సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. కేవీకే కో-ఆర్డినేటర్ డాక్టర్ డీ.సుధారాణి తమ ప్రాంగణంలో చేస్తున్న కార్యక్రమాలు వివరించారు. వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులతో మాట్లాడి వారిని అభినందించారు. యువనాయకులు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ తుమ్మల చౌదరి బాబు, డీసీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్, బీజేపీ మండల అధ్యక్షులు తాళ్లూరి ఫణి హరిప్రసాద్, తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తాడికొండ చిన్నా, ఏఎంసీ డైరెక్టర్ కోలపల్లి శ్రీవర్మ, తహసీల్దార్ విజయప్రసాద్, ఏఓ అనూష, వీఏఏలు, నాయకులు రైతులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక అమ్మకాలు పట్టించుకోని రెవెన్యూ అధికారులు





**నాగాయలంక డిసెంబర్ 3 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామంలోని అక్రమ ఇసుక వ్యాపారస్తులకు, అక్రమాలకు తావు లేకుండా పోవుచున్నది నాగాయలంక గ్రామ వాసులకు సమీపంలో కృష్ణ నది ఉన్నను గ్రామములోని ఇసుక కావలసిన వ్యక్తులకు ఇసుక లభ్యత లేదు కానీ అక్రమ ముగా ఇసుకను వివిధ ప్రాంతాల నుండి కృష్ణా నది నుండి రకరకాల మార్గాలలో తీసుకుని వచ్చి గ్రామములో వివిధ ప్రదేశాలలో నిలువ ఉంచి విక్రయాలు అధిక ధరలకు విక్రయించుచున్న టిప్పర్లతో రాత్రి వేళలో ఇసుకను తరలించుచున్నారు. ప్రజలు వారి చరవానుల ద్వారా రెవెన్యూ అధికారులకు తెలియ పరుస్తున్నను పట్టుకున్న పాపాన పోలేదు. పోలీస్ శాఖ అధికారులు మాత్రం కొన్ని కొన్ని సందర్భాలలో వారికి రాబడిన సమాచారం ప్రకారం కేసులు నమోదు చేయుచున్నారు. గతములో నాగాయలంక రెవిన్యూ అధికారి వారికి ఫోటోలతో సహా పేద ప్రజలకు అధికముగా ఇసుక విక్రయాలు జరుగుతున్న వని డంపింగ్ చేసే అమ్ముతున్నారని ఫిర్యాదు చేసినాము. ఈ విధముగా చేయటం వల్ల కూటమిప్రభుత్వానికి, అధికారులకు పైన నమ్మకం సన్నగిల్లుతుందని అక్రమాలను అరికట్టమని నియోజకవర్గ ప్రజలకు మంచి పేరు తీసుకుని వచ్చి, అక్రమార్కులపై చర్య తీసుకోమని సామాజిక మాధ్యమాలలో తెలియపరచినను స్పందన కనపడుటలేదు. చెయ్యమని తెలియపరచినను పట్టించుకున్న దాఖలు కనపడుటలేదు నాగాయలంక కు చెందిన ప్రముఖ రాజకీయ నాయకురాలిభర్త,తలశిల.బాలసుబ్రమణ్యం( బాలు) అక్రమముగా నిల్వచేసిన ఇసుకను అరికట్టి పేద ప్రజలకు కూటమికి ప్రభుత్వానికి మన అవనిగడ్డ నియోజకవర్గమునకు, కూటమీ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తారని కూటమి నాయకులు ప్రజలు కోరుతున్నారు.

# వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటమే ఎన్.డి.ఎ. ప్రభుత్వ ఆశయం




**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఎన్ఎస్ఎల్సీ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణారావు అన్నారు.బుధవారం బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలోని కమ్యూనిటీ హాలులో రైతు సేవా కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొని రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించడంతో పాటు,పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. రానున్న నాలుగు సంవత్సరాల్లో రైతును రాజుగా చేసేందుకు, నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్,ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు తదితర పంచసూత్రాల ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని "అన్నదాత సుఖీభవ"పథకం క్రింద రాష్ట్రంలోని 46 లక్షల మంది రైతులకు రెండు విడతలుగా 3,135 కోట్లు,గన్నవరం నియోజకవర్గంలో 24వేల మంది రైతులకు 16.05 కోట్లు, బాపులపాడు మండలంలో 9,229 మంది రైతులకు 5.82 కోట్లు, రంగన్నగూడెంలో 435 మంది రైతులకు 21 లక్షలు జమ చేసినట్లు తెలిపారు.గ్రామములోని రైతులు ఉద్యానవన శాఖ ద్వారా ఇచ్చే సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని పామాయిల్ పంటను ఎక్కువమంది రైతులు సాగుచేసి ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు.జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి జె.జ్యోతి మాట్లాడుతూ పామాయిల్ పంటలో అంతరపంటగా కోకో,కొబ్బరిలో పైనాపిల్ పంట సాగుచేయాలని ఉద్యానవన శాఖద్వారా బిందుసేద్యానికి 5 ఎకరాలు లోపు రైతులకు 90శాతం,5నుంచి 10 ఎకరాల లోపు రైతులకు 70శాతం, 10 ఎకరాలకు పైన ఉన్న రైతులకు 50శాతం సబ్సిడిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, రకరకాల పంటలు సాగుచేస్తున్న రైతులందరు సమిష్టిగా ఉండి "ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్" (ఎఫ్.పి.ఓ.) ఏర్పాటు చేసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు కనకవల్లి శేషగిరిరావు, గ్రామ టి.డి.పి.అధ్యక్షులు పల్లగాని వీరంజనేయులు, మండల వ్యవసాయాధికారి బి.రంగనాథబాబు,మండల ఉద్యానవన శాఖ అధికారి సి.హెచ్. జోసఫ్ సుందరం,ఉద్యానవన శాఖ అసిస్టెంట్ వి.లలితకుమారి, పి.ఎ.సి. ఎస్. కార్యదర్శి కసుకుర్తి వరలక్ష్మి రైతు ప్రముఖులు పుసులూరు పూర్ణ వెంకట ప్రసాద్,కసుకుర్తి వేణుబాబు, జాలిపర్తి పూర్ణ చంద్రరావు,ఆళ్ళ పాండు రంగారావు,కసుకుర్తి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బేస్బాల్ పోటీలకు ఎంపికైన నాగాయలంక జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీలు



**నాగాయలంక డిసెంబర్ 3 మేజర్ న్యూస్ :** ఉమ్మడి కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ మండలం అహోబిలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి అండర్ 17 బేస్బాల్ పోటీలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగినయి వీటిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగాయలంక బాలికలు తమ్ము.తనుష నైన్త్ క్లాస్ పి.వల్లి శ్రీ నైన్త్ క్లాస్ అద్భుత ప్రదర్శన కన పరిచి జాతీయస్థాయి బేస్బాల్ పోటీలకు ఎంపికైనారు అని, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అలపర్తి సత్యనారాయణ తెలియజేసినారు వీరు జనవరి నెలలో న్యూఢిల్లీలో జరిగే బేస్ పాల్ నేషన్స్ లో పాల్గొన బోవు తున్నారని, గత నెలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో నరసరావుపేటలో స్విమ్మింగ్ కాంపిటీషన్ జరిగినాయి వీటిలో జిల్లా పరిషత్ హై స్కూల్ నాగాయలంక పాఠశాలకు చెందిన నాగిడి అశ్విని సిల్వర్ మెడల్ సాధించి జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైంది.ఈ విద్యార్థిని డిసెంబర్ 14 నుండి 17 వరకు కలకత్తాలో జరిగి నేషనల్ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొనబోవుచున్నది అద్భుత ప్రశ్న కనబరిచిన జాతీయ స్థాయికి ఎంపికైన పాఠశాల విద్యార్థులను ఎస్ఎంసి చైర్మన్ ఒక్కపట్ల లీలా మారుతి పాఠశాల ఫిజికల్ డైరెక్టర్, కే శివాజీ అభినందించారు.

## బ్రహ్మయ్య విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే, నేతలు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంట సాల కోపరేటివ్ బ్యాంక్ ఆవర ణలో ఏర్పాటుచేసిన శాసన సభ మాజీ చైర్మన్ గొట్టిపాటి బ్రహ్మయ్య 127 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహ నికి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, బ్రహ్మయ్య కుటుంబ సభ్యులు పూలమా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజా మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో సైమన్ గో బ్యాక్ నినాదంతో చట్ట ఉల్లంఘన ఉద్యమంలో ఈ ప్రాంతం నుంచి కీలక పాత్ర పోషించిన నేత బ్రహ్మయ్య అని తెలిపారు. ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్ (రాజా), మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ విద్యా ట్రస్ట్ ప్రతినిధులు కొండపల్లి రామకృష్ణ, తదితర నేతలు పాల్గొన్నారు..

## దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ట్రై సైకిల్స్ పంపిణి



**పామర్రు మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పామర్రు లోని సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల హక్కులు, గౌరవం, శ్రేయస్సు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సి.ఎస్.ఆర్ నిధులతో సమకూర్చిన ఎలక్ట్రికల్ ట్రైసైకిళ్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కుమార్ రాజా అందజేశారు. మండల పరిధిలోని చెన్నువానిపురంకు చెందిన చల్లగ రవికుమార్, బడే సుబ్బారావు, పమిడిముక్కల మండలం తాడంకి గ్రామానికి చెందిన కొండ్రు చిన్నయ్య లకు ట్రై సైకిళ్లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు తమ అవసరాలను గుర్తించి అన్ని విధాలుగా ఆదుకుంటున్న ఎమ్మెల్యే కుమార్ రాజాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు చాట్ల రమేష్, జక్కా శ్రీనివాసరావు, పానుగంటి సందీప్, మంతెన రామాంజనేయులు తదితరులతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నాం



**ఏపీఐఐసీ కాలనీలో నీటి సమస్యను పరిష్కరించాం**

**ఇప్పుడు 16వ డివిజన్‌లో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు**

**16వ డివిజన్‌లో కోటి 93 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్**





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** తూర్పు నియోజకవర్గంలోని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటున్నామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. బుధవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 16వ డివిజన్‌లోని గీతానగర్ కట్ట, భూపేష్ గుప్తా నగర్ ఏరియాలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఆయన స్థానికులను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తెలియజేసిన సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆయా విభాగాల అధికారులను ఆయన కోరారు. అనంతరం రూ. ఒక కోటి 93 లక్షల వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఈ డివిజన్‌లో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఇప్పుడు ఈ పనులకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. ఏ సమస్యకు అయినా శాశ్వత పరిష్కారం చూపేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఏపీఐఐసీ కాలనీలోని నివాసాల దగ్గర వర్షం వచ్చినప్పుడు ఇళ్ళముందు రోజుల తరబడి వర్షం నీరు నిల్వ ఉండేవని చెప్పారు. వర్షం వచ్చినప్పుడు ఆ ప్రాంత వాసులు ఇళ్ళకు తాళాలు వేసి మరో ప్రాంతానికి అద్దెలకు వెళ్ళేవారని చెప్పారు. అంత తీవ్రమైన సమస్యను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్రాస్ ఐఐటీ నిపుణులకు చూపించి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించుకుని పనులు చేపట్టి పూర్తిచేశామన్నారు. ఇప్పుడు వర్షం పడిన నిమిషాల వ్యవధిలోనే అక్కడ నీరు కాలువల్లో కలిసేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. అదే విధంగా ఈ డివిజన్‌లో ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్యకు కూడా శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకున్నామని, అందుకోసం ఒక కోటి 93 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఇప్పుడు పనులు చేపడుతున్నామన్నారు. ఈ పనులు పూర్తి అయితే ఈ డివిజన్‌లో భూగర్భ డ్రైనేజీ సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. రత్నం రమేష్ మాట్లాడతూ గతంలో ఈప్రాంతంలో వర్షం వచ్చినప్పుడు వరద నీటిలో మునిగిపోయేదన్నారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఈ సమస్యపై స్పందించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్ళడమే కాకుండా ఆయనను స్వయంగా ఈ ప్రాంతానికి తీసుకువచ్చి చూపించారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా వెంటనే స్పందించి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని చెప్పారు. కృష్ణానదికి ఇప్పుడు ఎంత భారీ వరద వచ్చినా ఈ ప్రాంతంలోకి చుక్క నీరు రావడం లేదన్నారు. ఇప్పుడు అదే విధంగా 16వ డివిజన్‌లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించడానికి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చర్యలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. బహాదూర్ మాట్లాడుతూ డివిజన్‌లో ఎప్పటి నుంచో ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ఎమ్మెల్యే గద్దెరామమోహన్ చర్యలు తీసుకుంటున్నందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు గద్దె రామమోహన్, ఉమ్మడిశెట్టి రాధిక, బహుదూర్, చందు శివరామకృష్ణ, పూన్నవల్లి రాధాకృష్ణ, రత్నం రమేష్, రామిరెడ్డి, కొడాలి సోమేశ్వరరావు, నిమ్మల హేమ, గోగుల ఏసుబాబు, ఈఈ సామ్రాజ్యం, జస్వంత్, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. .

## అన్న క్యాంటీన్లో ఆహార నాణ్యతను పరిశీలించిన కమిషనర్





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అన్న క్యాంటీన్లో ఆహార నాణ్యతను, స్వయంగా తానే తిని పరిశీలించారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఐఏఎస్. బుధవారం ఉదయం ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్‌లో గల అన్నా క్యాంటీన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి అన్న క్యాంటీన్ లోని నోడల్ ఆఫీసర్లు ఖచ్చితంగా ఏదో ఒక సమయంలో ఎప్పుడో ఒకసారి ఆకస్మికంగా ఆహార నాణ్యతను పరిశీలించేందుకు అక్కడ ఆహారం తీసుకోవాలని, తద్వారా వారికి ఆహార నాణ్యత ఖచ్చితంగా తెలుస్తుందని, అక్కడికి వచ్చే ప్రజలను తరచుగా వారి అభిప్రాయాలు తెలుసుకుంటూ ఉండాలని ప్రతి రోజు పర్యవేక్షిస్తూ అన్న క్యాంటీన్లో ఉండే వసతులలో ఎటువంటి మరమ్మతులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ యుటి ఫర్హీన్ జాహిద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుపై అధికారులకు సూచనలు చేసిన ఎమ్మెల్యే



**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామంలో బుధవారం నిర్వహించిన "రైతన్నా! మీకోసం" కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వ్యవస్థ పట్ల అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలు సమయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ముఖ్యంగా రైస్ మిల్లర్లు - రైతుల మధ్య తేమ శాతం విషయంలో పారదర్శకత తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ఏ విధమైన అవకతవకలకు తావు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిగా సుస్థిరంగా, నిష్పక్షపాతంగా కొనసాగాలని పేర్కొన్నారు. కస్టోడియన్ అధికారితో పాటు సంబంధిత అధికారులు మొత్తం కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ముందుగా ఆరపెట్టిన ధాన్యం సిద్ధంగా ఉంచిన రైతులకు వెంటనే గోనెసంచులు అందించాలని, అవసరమైతే లారీ సౌకర్యం కూడా వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మండలంలో ఇప్పటివరకు పూర్తయిన వరి కోత వివరాలు, వరి కోతలు పూర్తయిన రైతులకు సంబంధించిన ధాన్యం అమ్మకాలు వంటి వివరాలను మండల వ్యవసాయ అధికారిణి బి.శివ నాగరాణి నుండి ఎమ్మెల్యే కుమార్ రాజా అడిగి తెలుసుకున్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా వ్యవసాయ అధికారులు కూడా ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు, వరి కోతలు పై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులకు విబిఎన్ -8, విబిఎన్ - 9, విబిఎన్ -10 రకాల మినుము విత్తనాలను అందజేశారు. అలాగే వరి కోతకు వచ్చి ఆరబెట్టిన ధాన్యానికి సంబంధించిన రైతులకు 'పట్టాలు'ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, తహసిల్దార్ జి. రవికాంత్, మండల వ్యవసాయ అధికారి బి.శివ నాగరాణి, అధికారులు, పలువురు పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

### అధికారులతో జేసీ ఎస్.ఇలక్కియ

**విజయవాడ రూరల్, డిసెంబర్ 3, మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సీజన్ (2025-26)కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఇలక్కియ బుధవారం విజయవాడ రూరల్ నున్నలో పర్యటించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధాన్యాన్ని విక్రయించడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు మద్దతుధరకు రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని విక్రయించుకోవాలని.. దళారులను ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మవద్దని పేర్కొన్నారు. జిల్లాలో 150 రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. వాతావరణం మబ్బు పట్టి ఉన్నందున కల్లాల్లో ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కొనుగోలుతో పాటు సురక్షిత ప్రాంతాలకు తరలించడం, ధాన్యం తడవకుండా ముందస్తు చర్యగా 2,200 టార్పాలిన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్ ఇలక్కియ స్థానిక చౌక ధరల దుకాణాన్ని కూడా తనిఖీ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులకు సరుకుల పంపిణీ రికార్డులను పరిశీలించారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999